విశ్వకర్మలు ఆర్థికంగా ఎదగాలి

రామాయంపేటలో ప్రధాన కార్యదర్శిని సన్మానిస్తున్న జిల్లా అధ్యక్షుడు రవిచారి

రామాయంపేట, ఫిబ్రవరి 5: జిల్లాలోని స్వర్ణకారులు ఆర్థికంగా ఎదగాలని, ఇందుకు ప్రభుత్వం వడ్డీలేని రుణాలివ్వాలని జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు పూనా రవిచారి, ప్రధాన కార్యదర్శి సుంకోజు దామోదర్‌చారి కోరారు. సోమవారం రామాయంపేటలోని స్వర్ణకార సంఘ భవనంలో జిల్లా సమావేశం ఏర్పాటు చేసి దామోదర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న స్వర్ణకారులు పేదరికాన్ని అనుభవిస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం స్వర్ణకారులకు ప్రత్యేక ప్యాకేజీని ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా స్వర్ణకార నిధిని ఏర్పాటు చేయాలన్నారు. వడ్డీలేని రుణాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సరాఫ్ సతీశ్‌చారి, దాసోజు బ్రహ్మంచారి, మెదక్ పట్టణ అధ్యక్షుడు రమేశ్‌చారి, వెంకటస్వామి, శ్రీనువాస్, రామకృష్ణ, శ్రీనివాస్, లక్ష్మణ్‌చారి, హెల్ది లక్ష్మీనారాయణ ఉన్నారు.

పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యం

నర్సాపూర్ మున్సిపల్ 8వ వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ వైర్మన్ అశోక్‌గౌడ్

నర్సాపూర్, ఫిబ్రవరి 5: నర్సాపూర్ మున్సిపాలిటీలో పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తెలిపారు. సోమవారం 8వ వార్డులో మున్సిపల్ చైర్మన్ పర్యటించి పలు సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుల్లో డ్రైనేజీ సమస్యలు ఉండకుండా చూడాలని కార్మికులు, సిబ్బందికి సూచించారు. వార్డుల్లో చిన్నచిన్న సమస్యలు సత్వరమే పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. కౌన్సిలర్ రాంచందర్, శానిటైజర్ ఇన్‌స్పెక్టర్ మురళి, కాలనీవాసులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో లైన్‌మన్ మృతి

చేగుంట, ఫిబ్రవరి 5: విద్యుదాఘాతంతో లైన్‌మన్ మృతి చెందిన ఘటన మండలంలోని చిన్నశివునూర్ శివారులో ఆదివారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్సింగి మండల కేంద్రానికి చెందిన డి.కృష్ణ (52) చిన్నశివునూర్ శివారులోని ఓ పరిశ్రమలో విద్యుత్ మరమ్మతులు చేస్తున్న సమయంలో ఆకస్మికంగా విద్యుత్ సరఫరా కావడంతో షాక్‌కు గురై కిందపడిపోయాడు. వెంటనే స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం హైదరాబాద్ దవాఖానకు తరలిస్తుండగా పరిస్థితి విషమించి కృష్ణ మృతి చెందాడు. చేగుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బెనిఫిట్స్ వచ్చేలా కృషి చేస్తామని ఏఈ రాములు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తూప్రాన్ ఏరియా దవాఖానకు తరలించినట్లు ఎస్సై హరీశ్‌గౌడ్ తెలిపారు.

ఇచ్చిన హామీని మోదీ నిలబెట్టుకోవాలి

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 5 : ఎన్నికల సమయంలో విశ్వరూప మహాసభలో ప్రధాని మోదీ మాదిగలకు ఇచ్చిన వర్గీకరణ హామీని నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు ప్రభాకర్ డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టులో ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చించి మాదిగలకు అనుకూలంగా తీర్పు నిచ్చి న్యాయం చేయాలని కోరారు. గత ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చిన అసైన్డ్ భూములను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టా ఇచ్చి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.

పరీక్షా ప్యాడ్ల అందజేత

చేగుంట మండల కేంద్రంలోని ఓ పాఠశాలలో దాతల సహాయంతో పరీక్షా ప్యాడ్లను పలు యువజన సంఘాల నాయకులు సోమవారం పదోతరగతి విద్యార్థులకు అందజేసినట్లు జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం నీరజ తెలిపారు.

– చేగుంట, ఫిబ్రవరి 5

మైనార్టీ పాఠశాల, కళాశాలలో ప్రవేశాలు

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 5 : జిల్లాలోని మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాలకు ఈ నెల 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జెమ్లానాయక్ సోమవారం ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి 5, 6, 7, 8వ తరగతులతోపాటు జూనియర్ కళాశాల ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఖాళీలకు ప్రవేశాలకు గడువు పెంచినట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల మైనార్టీ విద్యార్థులు www.tmreis. telangana. gov. in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు హెల్ప్ లైన్ నంబర్ 040-2347909ను సంప్రదించాలన్నారు. లేదా కలెక్టరేట్‌లోని 2వఅంతస్తులో మైనార్టీ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు 'పేట' విద్యార్థులు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పెద్దశంకరంపేట విద్యార్థులు

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 5: ఉమ్మడి మెదక్ జిల్లా అబాకస్ పోటీల్లో పెద్దశంకరంపేట విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ సీతా రామారావు సోమవారం తెలిపారు. సంగారెడ్డిలోని విశ్వం ఎడ్యుకేషన్ టెక్నాలజీ ఆధ్వర్యం లో నిర్వహించిన జోనల్ లెవల్ పోటీల్లో సం స్కార్ విద్యాలయం నుంచి 14 మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. అబాకస్ విభాగంలో కౌశిక్ మొదటిస్థానం, వేదిక మ్యాప్‌లో భానుప్రియ మొదటి స్థానం, రాగం సు దీక్ష ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి ఎంపికైన విద్యార్థులనుఉపాధ్యాయులు అభినందించారు.

సేవలు గుర్తింపు నిస్తాయి..

రామాయంపేట, ఫిబ్రవరి 5: గ్రామంలో చేసిన సేవలు ఎల్లకాలం గుర్తుండి పోతాయని వైస్ ఎంపీపీ ముస్కుల ప్రవంతి సిద్ధిరాంరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని డి.ధర్మారం గ్రామంలో పంచాయతీ పాలక వర్గ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బొడ్డు శంకర్, మాజీ ఉప సర్పంచ్ గోపాల శైలజ, మాజీ వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.

అలేఖ్యకు ఘన సన్మానం

రామాయంపేట, ఫిబ్రవరి 5: జిల్లాలోని ఐసీడీఎస్‌లో ప్రాజెక్టు డైరెక్టర్‌గా ఉద్యోగం సాధించిన రామాయంపేట మండలం డి.ధర్మారం గ్రామానికి చెందిన అలేఖ్యను డీబీఎఫ్ నాయకులు శంకర్, సంజీవులు సోమవారం ఘనంగా సన్మానించారు.

విపత్తుల నిర్వహణపై అవగాహన

- నేటి నుంచి ఎన్‌డీఆర్‌ఎఫ్ అవగాహన కార్యక్రమాల షెడ్యూల్
- కలెక్టర్ రాజర్షి షా

మెదక్, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): విపత్తుల నిర్వహణపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం ఎన్‌డీఆర్ఎఫ్ (జాతీయ విపత్తుల నిర్వహణ రెస్పాన్స్ ఫోర్స్) అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ విపత్కర ఘటనలు జరిగినప్పుడు ప్రజలు ఏ విధంగా వ్యవహరించాలో అవగాహన ఉండాలన్నారు. ప్రకృతి విపత్తులు, అగ్ని ప్రమాదాలు, వరదలు, సునామీ, సైక్లోన్, భవనాలు కూలిపోయిన సమయంలో, ఆపదలో ఉన్న సమయాల్లో ఎలా రక్షించుకోవాలో ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు అవగాహన కల్పిస్తాయన్నారు. విపత్కర పరిస్థితుల్లో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా బేసిక్ టెక్నిక్స్‌ను ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులకు మెళకువలను జిల్లాలో ఈ నెల 6 నుంచి 21వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాయన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలన్నారు.

అవగాహన కార్యక్రమాల షెడ్యూల్

6న పాపన్నపేట మండల కేంద్రం, 7న మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, 8న నర్సాపూర్‌లోని టీటీడబ్ల్యూఆర్‌జేసీ, 9న మెదక్‌లోని ఎన్‌వైకేఎస్, 10న డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్, 12న మెదక్ కలెక్టర్ కార్యాలయం, 13న మెదక్ పట్టణం, 14న శివ్వంపేట్ మండల కేంద్రం, 15న డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీస్, 16న టేక్మాల్ మండల కేంద్రం, 17న పోలీస్ గ్రౌండ్ మెదక్, 19న తూప్రాన్ మండల కేంద్రం, 20న పోతంశెట్‌పల్లి గ్రామం, 21న మెదక్‌లోని కలెక్టరేట్‌లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజర్షి షా

ప్రజాప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షి షా

ఈవీఎంల ఎఫ్ఎల్‌సీ ప్రక్రియను పర్యవేక్షించిన కలెక్టర్

జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ రాజర్షి షా సోమవారం పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్‌ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఎన్నికల సామగ్రిని భద్రపర్చి గదులను పరిశీలించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పని తీరును ప్రాథమికంగా పరిశీలన (ఎఫ్ఎల్‌సీ) చేసేందుకు ఈసీఐఎల్‌కు చెందిన ఏడుగురు సాంకేతిక నిపుణుల బృందం జిల్లాకు చేరుకున్నది. ఈ బృందం పది రోజుల పాటు ఇక్కడే ఉండి ఈవీఎంల పని తీరును పరిశీలించనున్నది. 1197 బ్యాలెట్ యూనిట్లు, 947 కంట్రోల్ యూనిట్లు, 911 వీవీ ప్యాట్లను నిపుణుల బృందం పరిశీలిస్తుందని ఎన్నికల విభాగం అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, నిబంధనలు తు.చ తప్పకుండా పాటించాలన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రమేశ్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సర్పంచ్‌ల పదవీకాలం ముగిసినందున ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 469 పంచాయతీలు, 21 మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు తెలిపారు. ఈ నెల 7 నుంచి 15వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇంటింటికీ తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నూతన పంచాయతీరాజ్ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. నిత్యం పారిశుధ్య నిర్వహణను పర్యవేక్షించాలని, మురుగు కాల్వలను శుభ్రం చేయించాలని, ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలన్నారు. ఆదాయ వ్యయాలపై సమీక్షించాలని, గ్రామాభివృద్ధి ప్రణాళికలు రూపొందించి సర్పంచ్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, అదనపు ఎస్పీ మహేందర్, పరిశ్రమల శాఖ జీఎం కృష్ణమూర్తి, డీఏవో గోవింద్, మెదక్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, ఏడీ ఎఫ్ నర్సింగరావు, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్‌రావు, నవీన్, సికిందర్, తహసీల్దార్ శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతు రక్షణ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

తెలంగాణ రైతు రక్షణ సమితి క్యాలెండర్‌ను కలెక్టరేట్‌లో కలెక్టర్ రాజర్షిషా సోమవారం ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీహరిరావు, జిల్లా అధ్యక్షుడు యాదా గౌడ్, గౌరవ అధ్యక్షుడు మైసయ్యాదవ్, ఉపాధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, ప్రచార కార్యదర్శి అశోక్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు నరేందర్, కోశాధికారి వెంకటేశం, కార్యవర్గ సభ్యులు నర్సారెడ్డి, జిల్లా సభ్యులు బేతయ్య, రాజు, వలీపాషా, బాలునాయక్ పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న సీఐ

ఫైరింగ్ టెస్ట్‌లో తూప్రాన్ సీఐకు మొదటి స్థానం

తూప్రాన్, ఫిబ్రవరి 5: మెదక్‌లో జిల్లా పోలీసు అధికారులకు నిర్వహించిన ఫైరింగ్ ప్రాక్టీస్ టెస్ట్‌లో తూప్రాన్ సీఐ కృష్ణ ప్రథమ స్థానంలో నిలిచారు. ఎస్పీ బాలస్వామి జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

ఆర్థిక ఇబ్బందులతో ఒకరి ఆత్మహత్య

రామాయంపేట, ఫిబ్రవరి 5 : ఆర్థిక ఇబ్బందులతో ఒకరు పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రామాయంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని తొనిగండ్ల గ్రామంలో ఆదివారం రాత్రి జరిగింది. పోలీసులు, కుటుంబీకుల కథనం ప్రకారం.. రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామానికి చెందిన మైసం గల్ల సిద్దిరాము లు(48) గ్రామ శివారులో ఆదివారం రాత్రి పురుగు మందు తాగి ఆపస్మారక స్థితిలోకి వెళ్లి పోయాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు వెంటనే రామయాంపేట ప్రభుత్వ దవాఖానకు 108 అంబులెన్సులో తరలించారు. కామారెడ్డి ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో సోమవారం మృతిచెందాడు. మృతుడికి సుమారు రూ.7 లక్షల అప్పులు కావడంతో కొంతకాలంగా తీవ్ర మనోవేదనకు గురైనట్లు తెలిపారు. అందుకే ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి భార్య సిద్దవ్వ తెలిపింది. రామాయంపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



మొగి పురుగుతో ఎర్రబారిన వరి పంటను చూపుతున్న రైతు

వరి పైరుకు మొగి పురుగు ముప్పు

చిలిపిచెడ్, ఫిబ్రవరి 5: మండలంలోని చండూర్ గ్రామంలో మొగి పురుగు ప్రభావంతో ఆరెకరాల వరి పొలం ఎర్రబారింది. రైతు చెన్నమొల్ల మహేశ్వర్‌రెడ్డి సాగు చేస్తున్న 15 ఎకరాల్లో వరి సాగుచేస్తున్నాడు. ఆరు ఎకరాల్లో మొగి పురుగు భారీగా విస్తరించింది. దీంతో ఎన్నిసార్లు పురుగు మందులు చల్లినా లాభం లేక.. ఏం చేయాలో తోచక ఇబ్బంది పడ్డాడు. మొగి పురుగు నివారణకు మందులు, ఎరువులు అందుబాటు ఉంచాలని రైతు కోరుతున్నాడు.

వ్యాయామంతో మానసిక ఒత్తిడి దూరం

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 5 : శారీరక వ్యాయామంతో మానసిక ఒత్తిడి తగ్గుతుందని ఎస్పీ డాక్టర్ బాలస్వామి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్‌లో డీమొబిలైజేషన్ పరేడ్ ముగింపు కార్యక్రమానికి ఎస్పీ హాజరయ్యారు. సాయుధ విభాగంలోని పోలీస్ అధికారులు, సిబ్బందితో సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణలో పరోక్షంగా, ప్రత్యక్షంగా ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ఎస్పీ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, సీఐలు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ డాక్టర్ బాలస్వామి

సమస్యలు త్వరగా పరిష్కరించాలి

అర్జీదారుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఎస్పీ డాక్టర్ బాలస్వామి అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. హైదరాబాద్ చింతల్ నివాసులైన ఉప్పునపల్లి దుర్గ తన భర్తతో విభేదాల కారణంగా విడిపోయిందని, వారిని కలుపుతానని బొమ్మిల అనిల్ తరచూ ఫోన్ చేసి వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసింది. ఈ విషయమై అనిల్ ఇంట్లో తెలుపగ తనను బెదిరించడమే కాక చేయి చేసుకున్నారని ఆరోపించింది. చట్టప్రకారం తగిన న్యాయం చేయాలని అల్లాదుర్గం సీఐకి ఎస్పీ సూచించారు.

కోరిన కోర్కెలు తీర్చే కర్నాల్‌పల్లి ఎల్లమ్మ

- నేటి నుంచి ఆలయ 24వ వార్షికోత్సవం
- 9న జమదగ్ని ఎల్లమ్మ కల్యాణం
- జాతరకు ఏర్పాట్లు పూర్తి: చైర్మన్ రాములుగౌడ్

విద్యుత్ దీపాలతో ఆలంకరించిన కర్నాల్‌పల్లి రేణుకాఎల్లమ్మ దేవాలయం

చేగుంట, ఫిబ్రవరి 5: మాఘ అమావాస్య సందర్భంగా ఈనెల 6 నుంచి 10వ తేదీ వరకు కర్నాల్‌పల్లి రేణుకాఎల్లమ్మ 24వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రాములుగౌడ్ తెలిపారు. ఈ నెల 9 శుక్రవారం కర్నాల్‌పల్లి రేణుకాఎల్లమ్మ జమదగ్ని కల్యాణోత్సవానికి భారీగా భక్తులు రానున్నట్లు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక వసతి గదులు, షెడ్లు, మరుగుదొడ్లు, తాగునీరు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా హైదరాబాద్, మహారాష్ట్రల నుంచి వేలాది మంది భక్తులు హాజరవుతారన్నారు. కోరుకున్న వారికి కొంగు బంగారంగా ఉన్న ఎల్లమ్మ తల్లి వద్ద నిత్యం వాహన పూజలు, అభిషేకాలు, ఒడిబియ్యం, బోనాలు, పుట్టిన రోజులు, పెండ్లిళ్లు, పుట్టు వెంట్రుకలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటారన్నారు. జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని చైర్మన్ రాములుగౌడ్, వైస్ చైర్మన్ ప్రవీణ్‌గౌడ్ కోరారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

ఎల్లమ్మ వార్షికోత్సవానికి వచ్చే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేశాం. మొదటి రోజు లండకు పోవుట, రెండో రోజు జోగు ఎత్తుట, మూడో రోజు కాటమయ్యకు, అమ్మవారికి బోనాలు తీయుట, నాలుగో రోజు రేణుకా(ఎల్లమ్మ) జమదగ్నిల కల్యాణోత్సవం, ఐదో రోజు అమ్మవారికి నాగవెళ్లి, సాయంత్రం సత్యాన బోనం వంటి కార్యక్రమాలు ఆలయ సంప్రదాయబద్ధంగా ఏటా జరుపుతున్నాం.

– అంజాగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, కర్నాల్‌పల్లి

సాహిత్య అకాడమీ పోటీలకు యూసుఫ్‌పేట వాసి

పాపన్నపేట, ఫిబ్రవరి 5: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించే అన్నమయ్య సంకీర్తనలు, సంగీత, సాహిత్య, అకాడమీ పోటీల్లో మెదక్ జిల్లా పాపన్నపేట మండలం యూసుఫ్‌పేట గ్రామానికి చెందిన ఉప్పరి భువనేశ్వర్ ఎంపికయ్యారు. ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు తిరుపతిలో జరిగే ఈ పోటీల్లో మెదక్ జిల్లా నుంచి పాల్గొననున్నట్లు భువనేశ్వర్ తెలిపారు.

సాహిత్య అకాడమీ పోటీలకు ఎంపికైన భువనేశ్వర్

ముస్లింల ఆత్మీయ సమ్మేళనం

మసీద్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

నిజాంపేట, ఫిబ్రవరి 5: నిజాంపేటలోని మదర్సా ఉర్దూ పాఠశాలలో ముస్లింల ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం ఘనం గా నిర్వహించారు. మదర్సాలో చదువుకు న్న వాళ్లంతా 30 ఏండ్ల తర్వాత కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం వారు మసీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో అన్వార్, అబుబాకర్, షరీఫ్, థల్హా, అబ్దుల్, అమ్మర్, ఇసాక్ ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

ఎమ్మెల్యే ఆర్థిక సాయం

రామాయంపేట, ఫిబ్రవరి 5: రామాయంపేటలోని హుస్సేని బస్తీకి చెందిన మహిళ అజ్మత్ షరీఫ్ అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందింది. ఆ మహిళ కుటుంబానికి మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు రూ. 5వేల ఆర్థిక సాయాన్ని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాంచందర్‌గౌడ్, జహీరు ద్దీన్, బైరం కుమార్, అహ్మద్‌సాబ్, ఫరీద్ సాబ్ ద్వారా అందజేశారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 5: చిన్నశంకరంపేటకు చెందిన ప్రభాకర్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తలకు తీవ్రగాయాలయ్యాయి. బాధిత కుటుంబానికి డాక్టర్ శ్రీధర్, రాధిక డయాగ్నస్టిక్ సెంటర్ తూప్రాన్ వారు సోమవారం రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు.

దరఖాస్తు చేసుకోవాలి

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 5: జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి సోమవారం ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి రెన్యూవల్‌తోపాటు నూతన విద్యార్థులు మార్చి 31లోగా epass.cgg. gov. in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాల యాజమాన్యం అర్హత గల విద్యార్థుల నుంచి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

రేగోడ్, ఫిబ్రవరి 5: ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అల్లాదుర్గం సీఐ రేణుక తెలిపారు. సోమవారం రేగోడ్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు క్రయవిక్రయాలు జరిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ రేణుక అన్నారు.

ఆశయాలు నెరవేర్చాలి

రామాయంపేట, ఫిబ్రవరి 5: విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని హెచ్ఎం శ్రీనివాస్, లయన్స్ క్లబ్ స్నేహ బంధు జోన్ చైర్మన్ రవీందర్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని కోనాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, నోటు బుక్కులు అందజేశారు. కార్యక్రమంలో దీప్ చందు, శివరాజయ్య, అబ్దుల్ రశీద్, భగవాన్ దాస్, దేవేందర్, మహేందర్, కమ్మరి శ్రీనువాస్, భాగ్యలక్ష్మి, కల్పన ఉన్నారు.

ఉచిత శిబిరానికి స్పందన

రామాయంపేట, ఫిబ్రవరి 5: మండలంలోని సుతారిపల్లి గ్రామంలో సోమవారం మేడ్చల్ మెడిసిటీ వైద్య బృందం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని మెడిసిటీ వైద్యులు 125 మందికి ఉచితంగా వైద్యం అందించారు. కంటి, చెవి, ముక్కు, గొంతు, వరిబీజం, గడ్డలు, కణతులు తదితర వాటికి సంబంధించిన వ్యాధులకు చికిత్సలు చేశారు. ఆపరేషన్ అవసర మున్న 30 మందిని గుర్తించి వారిని మెడిసిటీ దవాఖానాలో ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. వైద్యులు వినయ్, గగన్, ఆదిత్యారావు, మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమారస్వామి, నాగార్జున, డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గట్టు ప్రశాంత్ ఉన్నారు.

పెండింగ్ బకాయిలు చెల్లించాలి

వెల్దుర్తి, ఫిబ్రవరి 5: ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని సెంకడరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులను పట్టించుకుని పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

విజయవంతం చేయాలి

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 5 : గాల్ చలో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు విఠల్ అన్నారు. సోమవారం ఆయా గ్రామాల బూత్ లెవల్ అధ్యక్షులతో చలో అభియాన్ వర్క్‌షాప్ చర్చ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు శ్రావణ్‌కుమార్, కృష్ణ, సుధాకర్, విజయ్‌కుమార్, సుభాశ్ పాల్గొన్నారు.

దేవేందర్‌రెడ్డి పరామర్శ

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 5: చిన్నశంకరంపేటకు చెందిన జర్నలిస్టు జాలశ్యాం తల్లి ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి సోమవారం పరామర్శించ